గడప వద్దకే సంక్షేమం, అభివృద్ధి



మాచవరంలో ఇంటింటి ప్రచారంలో నేతలు



వెదుళ్లచెరువులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజుభార్గవి

వెలిగండ్ల: సంక్షేమం, అభివృద్ధిని గడప వద్దకే చేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. మండలంలోని వెదుళ్లచెరువులో బుధవారం రాత్రి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించరన్నారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మవద్దన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పాల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ టి.సురేష్, యెలికె రమణయ్య, గంజి పరమేశ్వరరెడ్డి, సర్పు రమణయ్య, మాజీ సర్పంచ్ పరిణయ, టి.నాని, గంజి రవీంద్ర, కె. వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ తగరం సుజానమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేసినట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. మండలంలోని పోలవరం పంచాయతీలోని రాచగుండ్లపాడు, కలగట్ల నిమ్మ మహేశ్వరపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, సర్పంచ్ మునగల బ్రహ్మరెడ్డి, బూత్ కన్వీనర్ పేరం కొండారెడ్డి, పాలూరి శివారెడ్డి, చిలకల మాలకొండారెడ్డి, కామిరెడ్డి వెంకట నాగిరెడ్డి, కామిరెడ్డి కొండారెడ్డి, పేరం కృష్ణారెడ్డి, మేడం రవీంద్రారెడ్డి, బొడ్డు రామకొండారెడ్డి, రామగిరి మున్నా, పొల్లూరు కుమారి, కుడుముల చికామణి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతం గుంట్ల సాల్మన్ రాజు అన్నారు. పట్టణంలోని 6వ వార్డు మాచవరంలో స్థానిక కౌన్సిలర్ పాతిరెడ్డి రాజారెడ్డి అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డిలు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, వాసవీ సత్రసముదాయల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో నవరత్నాల పథకాలతో రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, తమ్మినేని సుజాత, సిరువ గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌కే జిలానీ బాష, చింతం శ్రీనివాసుల యాదవ్, మాదాల సుబ్బారావు, పండ్ల ఖాదర్, బొట్టు శ్రీను, సయ్యద్ నాయబ్ రసూల్, పిల్లి రఘురామిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కౌన్సిలర్ రాజారెడ్డి, నాయకులు సూరసాని నర్సారెడ్డి, పాతిరెడ్డి సుబ్బయ్య, పాతిరెడ్డి రమణారెడ్డి, బత్తుల శ్రీను, బొడ్డు చిన రమణయ్య, గోవిందారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రాజబాబు, కొండలరావు, ప్రసాద్‌రావు, వల్లపు మాలకొండయ్య, విష్ణు, నరేష్, కౌన్సిలర్లు దాసరి మురళీ, రామనబోయిన శ్రీను, సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఎస్‌కే ఖాశింసా, దేవరాజ్, నాని, సందాని, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్,



ఆర్‌కే.పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, ఇతర నేతలు

మన్సూర్, నాగూర్‌వలి, రహిమాన్, మదార్‌వలి, భారతి, నాగమణి, నాగూర్‌బీ, కరీముల్లా, పలుకూరి భాస్కర్, వేముల శివా, చంటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని ఆర్.కే.పల్లి పంచాయతీ పరిధిలోని రెడ్డిగారిపల్లి, కొత్తపల్లి, భద్రాయపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మేకల బాలుయాదవ్, అంబాల చినవెంకటరెడ్డి, అంబాల లక్ష్మీదేవి, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు



నాగిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ, ఇతర నేతలు



నందనవనంలో ఎన్నికల ప్రచారం

వెలిగండ్ల: సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని కొట్టాలపల్లి, చౌడవరం, నాగిరెడ్డిపల్లి, మరపగుంట్ల గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పాల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచులు రామన అంకమ్మ, సైకం స్వర్ణ ఏడుకొండలు, టి.సురేష్, నాయకులు రామన భాస్కర్‌రెడ్డి, వై నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, నారాయణ, వెంకటేశ్వరరెడ్డి, సైకంఏడుకొండలు,వెంకటరెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి అన్నారు. పంచాయతీ పరిధి చెర్లోపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. నాయకులు బంకా నరసింహులు, కాశీమ్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



బేసిన్ పల్లెపాలెంలో బత్తుల సుప్రజ ప్రచారం

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఓటు వేసి గెలిపించాలని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ బుధవారం ఊళ్లపాలెం పంచాయతీ బేసిన్ పల్లెపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న మరలా ముఖ్యమంత్రి కావాలని, ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఎంపీటీసీ-2, తంబు ఆదినారాయణ, తంబు రఘురామయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

జగనన్న ఎన్నికల ప్రచార సభ సక్సెస్

- పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సురేష్

సింగరాయకొండ: టంగుటూరులో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బహిరంగసభను జయప్రదం చేసిన పార్టీ శ్రేణులు, ప్రజలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి భ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. వేలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని, ఇదే జోష్‌లో ఈనెల 13న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. .

ఘనంగా శ్రీనివాస కల్యాణోత్సవం



శ్రీనివాస కల్యాణోత్సవంలో మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో బుధవారం శ్రవణానక్షత్రం సందర్భంగా శ్రీనివాస కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కుమార్తె ప్రిస్టి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అభివృద్ధికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి



కరపత్రాలు అందిస్తున్న మంత్రి సురేష్ కుమార్తె ప్రిస్టి

సింగరాయకొండ: మండలంలో మౌలిక వసతుల కల్పనకు తన తండ్రి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గెలిపించాలని ఆయన కుమార్తె ప్రిస్టి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ట్రంకురోడ్డు, చాకలిపాలెం , మేదరబజారు, హనుమాన్‌నగర్, శ్రీరాంనగర్, వడ్డెపాలెంలో పర్యటించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, సోమిశెట్టి సురేష్, గాదంశెట్టి గుప్తా, గాదంశెట్టి విజయ్, ఆదాం, పామర్తి మాధవరావు, మసనం వెంకట్రావు, షేక్ నియాజ్, యనమల మాధవి, రవి, సాయివేణు, తన్నీరు నాగేశ్వరరావు, తన్నీరు భారతి, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

టంగుటూరు: అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని, 8 వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మద్రిపూడి మండలంలోని రాజుపాలెం వద్ద కారులో 26 పుదుచ్చేరి రాష్ట్ర మద్యం సీసాలు, టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామ సమీపంలో 114 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌చార్జి సయ్యద్ షకూర్, టీం సభ్యులు ఉన్నారు.

ఘనంగా మేడే వేడుకలు



సింగరాయకొండ ర్యాలీ..

వెలిగండ్ల: దోపిడీ లేని సమాజాన్ని నిర్మించాలని, సమ, సమాజ పరిపాలన కొనసాగించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రాయళ్ల మాలకొండయ్య అన్నారు. మే డే సందర్భంగా వెలిగండ్లలో సీఐటీయూ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పత్తిపాటి యానాదిరావు, ఏ. రంగస్వామి, బాలకాశి, పి. రవి, రాజేష్, ఖాజావలి, రంజాన్, బాలకాశయ్య, కారుమంచి సిద్దయ్య, నాగేశ్వరరావు, చినరంగయ్య, కాసింపీరా, కత్తి మోషె, రమేష్ పాల్గొన్నారు.

సింగరాయకొండ: కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా ఉన్న మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్. మోహన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కె. నాంచార్లు, కె. శ్రీను, సుధాకర్, బి. శ్రీను, బాబురావు, షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

కొండపి (మర్రిపూడి): ఫాసిస్ట్ మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వైవీ కృష్ణారావు పిలుపునిచ్చారు. మేడే వేడుకల్లో నాగరాజు, భారతి, మాణిక్యరావు, రమణయ్య, శేషయ్య, వెంకటేశ్వర్లు, రంగారరావు, నారాయణ, సిసింద్రి, బుజ్జి పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వివేకానంద జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సుందరరావు, రవి, నారాయణ, ప్రభాకర్, మల్లెల కృష్ణ శ్రావణి, మోజేసు, టి. రాము, టి. వెంకట్రావు, శ్రీను, యానాది పాల్గొన్నారు.

పామూరు: శ్రామిక, కర్షక జీవుల పండుగైన మేడే వేడుకలను ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పామూరుతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌తోపాటు కందుకూరు రోడ్డులో నాయకులు సయ్యద్ మౌలాలి, వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్‌రావు, పోతల ప్రభాకర్ హాజరయ్యారు. కె.మాల్యాద్రి, ఆకుల మోహన్‌రావు, ప్రసాద్, ఇర్రి వెంకటరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న హుసేన్‌రెడ్డి, రామిరెడ్డి

పామూరు: కనిగిరి పామూరు బస్టాండ్‌లో ఈ నెల 3న జరగనున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బహిరంగసభకు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, వేముల రాంబాబు, నాగేశ్వరరెడ్డి, బాషా పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): కనిగిరిలో జరిగే సీఎం ఎన్నికల ప్రచార బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య కోరారు. మండలం నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, నేతలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల

పీసీపల్లి: మండలంలోని గుంటపల్లి పంచాయతీలో 11 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. గుంటుపల్లి పంచాయతీకి చెందిన నేలపాటి ప్రకాశం, నేలపాటి సామ్యేలు, నేలపాటి వంశి, బెజవాడ కోటయ్య, బెజవాడ నూకయ్య, నల్లిపోగు పెదకొండయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ కోటేష్, పీసీపల్లి పంచాయతీకి చెందిన నేలపాటి దయాకర్, నేలపాటి సురేష్, చిన్న, కొడవటి కంటి జాన్, పోలిపోగు లచ్చయ్యలకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వలంటీర్ పోస్టులకు రాజీనామా

జరుగుమల్లి: మండలం పరిధిలోని వర్దినేనివారిపాలెం పంచాయతీ పరిధిలో పని చేస్తున్న 9 మంది గ్రామ వలంటీర్లు తమ ఉద్యోగానికి బుధవారం రాజీనామ చేశారు. రాజీనామ పత్రాలను స్థానిక పంచాయితీ కార్యదర్శి పోకూరి అశోక్ కుమార్‌కు అందజేశారు. అలాగే మండల పరిధిలోని పచ్చవ గ్రామానికి చెందిన 10 మంది వలంటీర్లు సచివాలయ కార్యదర్శి పోకూరి అశోక్ కుమార్‌కి అందజేశారు.

హనుమంతునిపాడు: మండల పరిధిలోని లింగంగుట్ల, హనుమంతునిపాడు గ్రామ పంచాయతీలోని 16 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ కె.లలితకు బుధవారం రాజీనామాపత్రం అందజేశారు.